www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

మీకు జర్నలిజంపై ఆసక్తి ఉందా.. అయితే ఆ అవకాశాన్ని మీకు మేం కల్పిస్తాం.
స్థానిక సమస్యలపై అవగాహన ఉంటే చాలు. సమాజహితమే లక్ష్యంగా
వేసే తొలిఅడుగే ఈ తొలిఅడుగు దినపత్రిక ముఖ్య ఉద్దేశం.
ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు, అవినీతిపై సమర శంఖాన్ని
పూరిస్తున్న తొలిఅడుగు దినపత్రికలో పనిచేయుటకు
ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరబాద్ జిల్లాలు, నియెజకవర్గాలలో
పనిచేయుటకు ఇన్‌చార్జిలు మండల రిపోర్టర్లు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించవలసిన నెం.
944 0884 331

హైదరాబాద్, అమరావతి | సంపుటి : 02 | సంచిక : 45 | శనివారం | 19 - 07 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 08 | వెల: 04

# మరో పదేళ్లు నేనే సీఎం..

## కేసీఆర్ వల్లే పాలమూరు ప్రాజెక్టు పూర్తి కాలే




తొలిఅడుగు హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టుతోపాటు దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులను అడ్డగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే సమయంలో కేసీఆర్ గత ప్రభుత్వ పనితీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం తన బాధ్యత అంటూ స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

2

## నేడు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం

తొలిఅడుగు వెలగపూడి : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు జరిగే అవకాశం ఉంది. ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నాయుడి నివాసంలో ఈ మీటింగ్ ను ఏర్పాటు చేశారు.ఈ నెల 21వ తేదీ నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో టీడీపీపీ సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ భేటీలో టీడీపీ ఎంపీలు 16 మందితో పాటు ఇద్దరు రాజ్యసభ సభ్యులు కూడా హాజరు కానున్నారు. వర్షాకాల సమావేశాల్లో పార్లమెంటులో టీడీపీ ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాలు, సమస్యలపై చర్చించేందుకు టీడీపీ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా పార్టీ ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.



## మరణించినా ఆధార్ అలాగే

తొలిఅడుగు హైదరాబాద్ : ఆధార్ కార్డు. ఇప్పుడు దేశంలో ఒక ప్రధానమైన గుర్తింపుగా మారింది. అన్నింటికీ ఆధార్ కార్డే ప్రామాణికంగా మారిపోయింది. అయితే ఇప్పుడు అదే ఆధార్ కార్డులు పెద్ద సమస్యగా మారాయి. చనిపోయిన వారి ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేయకపోవడంతో.. వారి గుర్తింపు కార్డులను దుర్వినియోగం చేస్తున్న సంఘటనలు వెలుగు చూడటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే యూఐడీఏఐ రంగంలోకి దిగి.. మృతుల ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసే పనిలో పడింది. కానీ చనిపోతున్న వారి సంఖ్యకు.. వారి ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసే సంఖ్యకు భారీ తేడా ఉండటంతో.. చనిపోయినా వారి ఆధార్ కార్డులు మాత్రం కోట్లల్లో పేరుకుపోయి ఉన్నాయి. ఆధార్ కార్డులకు సంబంధించి.. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు.. విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.

2




## గుండెపోటుతో డీఎస్పీ మృతి

తొలిఅడుగు హుజూరాబాద్ : సీనియర్ పోలీస్ అధికారి డీఎస్పీ మహేష్ గుండెపోటుతో శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందారు. కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న మహేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం ఉదయం విధులకు హుజూరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే హుజూరాబాద్ ఆసుపత్రికి తరలించినా, డాక్టర్లు సీపీఆర్ చేసి ఒక గంటకు పైగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అప్పటికే మహేష్ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మహేష్ 1995 బ్యాచ్‌కు చెందినవారు. ఆయన భార్య మాధవి హుజూరాబాద్ ఏసీపీగా పనిచేస్తున్నారు. మహేష్ ఆకస్మిక మరణ వార్తతో హుజూరాబాద్ తో పాటు కరీంనగర్ ప్రాంతాల్లో పోలీస్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. డీఎస్పీ మహేష్ కుటుంబానికి, ఏసీపీ మాధవికి పోలీసులు, సహచరులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భారీ వర్షం నేపథ్యంలో నగరవాసులకు

# హైడ్రా హెచ్చరిక

తొలిఅడుగు, హైదరాబాద్ : లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడి కక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది.హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, మణికొండ, మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లో భారీ వర్షం కురుస్తోంది. ఆయా ప్రాంతాల్లో జన జీవనం పూర్తిగా స్తంభించింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు.

4

HYDRAA



మొదటి పేజీ తరువాయి

**మరో పదేళ్లు నేనే సీఎం..**

అంతేకాదు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఉద్దేశిస్తూ 'నీ గుండె, నీ కుమారుడి గుండె మీద కూడా రాసుకో.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటా' అని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని హితబోధ చేశారు రేవంత్. 'నీకు దుఃఖమొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం' కానీ తెలంగాణ ప్రజల కోసం తాము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**రూ.200 కోట్ల వ్యయంతో...**

నాగర్‌కర్నూల్ జిల్లా జటప్రోలులో ముఖ్యమంత్రి



రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

**పాలమూరు పట్ల కేసీఆర్‌కు చిన్నచూపు**

గతంలో కేసీఆర్ నాయకత్వంలో పాలమూరు పట్ల నిర్లక్ష్యం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్.. పాలమూరు ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. వరద బాధితులకు ఇళ్లు కట్టిస్తానని చెప్పిన కేసీఆర్.. ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదన్నారు. రూ.25వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఇప్పటికే పూర్తయ్యేదన్నారు రేవంత్. అదే సమయంలో రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడేళ్లలో కూలేశ్వరంగా మారిందని ఎద్దేవా చేశారు.

**ప్రాజెక్టులకు కొత్త ఊపు**

ఈ సందర్భంగా సీఎం రేవంత్, పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. 'మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని' రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని మండిపడ్డారు.

**రైతులకు రుణమాఫీ, బోనస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారని, కానీ తాము 24 గంటలూ ఉచిత కరెంటు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**మహిళల సాధికారతకు పెద్దపీట**

మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ తాము తెలంగాణ ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు.

**దళితులు, ఆదివాసీలకు న్యాయం**

కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.

# మరణించినా ఆధార్ అలాగే

## కోట్లలో పేరుకున్న కార్డులు.. దుర్వినియోగానికి అడ్డుకట్ట పడేదెలా?

ఆధార్ కార్డు అనేది ఒక పౌరుడి గుర్తింపు. అందుకే 'నా ఆధార్.. నా గుర్తింపు' అనే నినాదాన్ని ఆధార్ కార్డుపై భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ముద్రిస్తుంది. ఒక వ్యక్తి చనిపోతే టెక్నికల్‌గా అతని గుర్తింపు కూడా పోయినట్లే. ఇప్పుడు ఏ పథకం కోసమైనా, ఎక్కడికి వెళ్లినా ఆధార్ కార్డు నే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఆధార్ తప్పనిసరి కాదు అని కేంద్ర ప్రభుత్వం ఎన్నోసార్లు క్లారిటీ ఇచ్చినా.. క్షేత్ర స్థాయిలో మాత్రం అది కనిపించడం లేదు. ఆధార్ కార్డు లేకపోతే.. పౌరులకు ఎలాంటి సేవలు అందడం లేదు. పుట్టిన పసిపిల్లలకు కూడా ఆధార్ కార్డు కావాల్సి వస్తోంది. అందుకే ఆధార్ కార్డు జారీని ప్రవేశపెట్టి 15 ఏళ్లు దాటినా.. ఇప్పటికీ ఆధార్ సెంటర్లలో రద్దీ మాత్రం తగ్గడం లేదు. మార్పులు-చేర్పులు, కొత్త కార్డుల దరఖాస్తులతో ఆధార్ కేంద్రాలు కిటకిటలాడుతూనే ఉన్నాయి. ఒక మనిషి చనిపోతే అతనికి సంబంధించిన గుర్తింపు క్రమంగా కనుమరుగు అవుతుంది. ఇక ప్రభుత్వం నుంచి అతడికి ఇచ్చిన గుర్తింపు కార్డులు గానీ, ఇతర సేవలు అన్నీ అక్కడితో ముగిసిపోతాయి. చనిపోయిన వ్యక్తి పేరును దుర్వినియోగం చేయకుండా.. అతడి గుర్తింపు రద్దు చేస్తారు. అయితే ఇప్పుడు మన దేశంలో అన్ని గుర్తింపు కార్డుల్లో అధిక ప్రాధాన్యం ఉన్న ఆధార్ కార్డుల విషయంలో మాత్రం ఇది జరగడం లేదు. ఇదే అదునుగా కొందరు.. చనిపోయిన వారి ఆధార్ కార్డులను దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏటా చనిపోతున్న వారి ఆధార్ కార్డులను రద్దు చేయకపోవడం వల్ల అవన్నీ కోట్లల్లో పేరుకుపోతున్నాయి. తాజాగా ఆర్టీఐ దరఖాస్తుకు వచ్చిన సమాధానంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

**మృతుల ఆధార్ కార్డులు ఎలా తొలగిస్తారు?**

ఆధార్ కార్డుల డీయాక్టివేషన్ కోసం.. యూఐడీఏఐకి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా సహాయం చేస్తుంది. సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) ద్వారా దేశంలోని 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సుమారు 1.55 కోట్ల మంది మరణాల రికార్డులను గుర్తించగా.. ఆ డేటాను ధృవీకరించిన తర్వాత 1.17 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను యూఐడీఏఐ డీయాక్టివేట్ చేసింది. అయితే సీఆర్ఎస్ వ్యవస్థ లేని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి మరణాల సంఖ్యకు సంబంధించిన రికార్డులను సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు 6.7 లక్షల మరణ రికార్డులు అందినట్లు యూఐడీఏఐ తెలిపింది. వాటిని డీయాక్టివేట్ చేసే ప్రక్రియ జరుగుతోందని వివరించింది.

**ఆధార్ డీయాక్టివేట్‌లో జాప్యం ఎందుకు?**

మరణించిన వారి ఆధార్ నంబర్లను డీయాక్టివేట్ చేసే ప్రక్రియ క్లిష్టంగా ఉందని.. రికార్డుల కోసం బయటి సమాచారంపై ఆధారపడి ఉంటుందని కేంద్ర ప్రభుత్వ అధికారులు వెల్లడించారు. మరణ ధ్రువీకరణ పత్రాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే డేటా, కుటుంబ సభ్యులు అందించే సమాచారంపైనే యూఐడీఏఐ ఎక్కువగా ఆధారపడుతుంది. గత 5 ఏళ్ల వార్షిక డేటాను అడిగినప్పుడు.. అలాంటి సమాచారం ఏటా నిర్వహించబడదని యూఐడీఏఐ బదులివ్వడం.. ట్రాకింగ్ లోపాలను తెలుపుతోంది. 2009లో యూఐడీఏఐ ఏర్పాటైనప్పటికీ.. ఇప్పటి వరకు దేశంలో ఎంత మంది ప్రజలకు ఆధార్ కార్డు లేదు అనే సమాచారం తమ వద్ద అందుబాటులో లేదని స్పష్టం చేసింది.

**క్లిష్టంగా ఆధార్ డీయాక్టివేషన్ ప్రక్రియ**

చనిపోయిన వారి ఆధార్ డీయాక్టివేషన్ కోసం అప్పటివరకు ఉన్న మార్గదర్శకాలను 2023 ఆగస్టులో సవరించారు. మరణాల రికార్డులను ఆధార్ డేటాబేస్‌తో సరిపోల్చుతారు. ఆధార్ నంబర్ డీయాక్టివేషన్ చేయాలంటే పేరు కనీసం 90 శాతం సరిపోలి ఉండాలి. మరణ తేదీ తర్వాత ఆధార్ కార్డు అప్‌డేట్ చేశారా అనేది చెక్ చేస్తారు. మరణించిన తర్వాత ఏదైనా అప్‌డేట్ జరిగినట్లు గుర్తిస్తే.. మళ్లీ ధృవీకరణకు పంపుతారు.

**జనాభాకు మించిన ఆధార్ కార్డులు (ఆధార్ సాచురేషన్ రేట్లు)**

ఒక ప్రాంతంలో నివసించే జనాభా సంఖ్య కంటే ఎక్కువ ఆధార్ కార్డులు ఉన్న సంఘటనలు కూడా ఉన్నాయి. మరణాల డేటా, ఆధార్ డీయాక్టివేషన్ల మధ్య ఈ తేడాలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా బిహార్ ఓటర్ల జాబితా సవరణలో స్పష్టంగా వెల్లడైంది. సీమాంచల్ ప్రాంతంలోని అనేక జిల్లాల్లో ఇది ఆధార్ సాచురేషన్ రేట్లు 100 శాతం దాటాయి. కిషన్‌గంజ్ - 126 శాతం, కటిహార్ 123 శాతం, అరారియా 123 శాతం, పూర్ణియా 121 శాతం, షేఖ్‌పురా - 118 శాతం నమోదయ్యాయి.

**ఆధార్ నంబర్ల డీయాక్టివేషన్ ఎందుకు కీలకం?**

దేశ పౌరుల గుర్తింపు కోసం ఆధార్ కార్డులను ప్రవేశపెట్టారు. అలాంటప్పుడు చనిపోయిన వారి ఆధార్ కార్డులు ఇంకా యాక్టివేట్ అయి ఉంటే.. వాటిని దుర్వినియోగం చేసే అవకాశం ఉంటుంది. అందుకే వాటిని తొలగించాల్సి ఉంటుంది. అంతేకాకుండా దేశంలో ఆధార్ కార్డుల ఆధారంగా ఎన్నో పథకాలు, సబ్సిడీలు, రాయితీలు అందుతున్నాయి. చనిపోయిన వారి ఆధార్ నంబర్లు తొలగించకపోతే.. పేరు మీద వాటిని అనర్హులు పొందే అవకాశం ఉంది. వీటితో పాటు ఇలా చనిపోయిన వారి కార్డులను తొలగించకుండా.. కొత్తగా పుట్టిన వారికి కార్డులు జారీ చేయడం వల్ల.. ఉన్న జనాభా కంటే ఆధార్ కార్డుల సంఖ్య ఎక్కువై గందరగోళం తలెత్తే పరిస్థితి నెలకొంటుంది. ఆధార్ కార్డుల విషయంలో యూఐడీఏఐ తీసుకుంటున్న చర్యలు బాగానే ఉన్నా.. డేటా కచ్చితత్వాన్ని పెంచేందుకు.. చనిపోయిన వారి ఆధార్ కార్డులను సరైన సమయంలో తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందువల్ల మృతుడి కుటుంబ సభ్యులు దీన్ని బాధ్యతగా భావించి, ఆధార్ డీయాక్టివేషన్ చేయించాలి. పౌరులు దీన్ని తప్పనిసరిగా చేయించేవిధంగా ప్రభుత్వం కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఆధార్ దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయగలం.



# రామాలయం ఆక్రమణపై గ్రామస్థుల ఆందోళన


తొలిఅడుగు సీతానగరం మండలం.: సీతానగరం ప్రధాన రోడ్డుపై ఉన్న పురాతన రామాలయాన్ని ఆక్రమించి స్వీట్ కొట్టు ఏర్పాటు చేసిన ఘటనపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమా హాలు పక్కన ఉన్న ఈ రామాలయాన్ని పట్టించు కోకుండా, స్వీట్ షాపుకే ప్రాధాన్యత ఇవ్వడంపై గ్రామస్థులు ఆందోళన చేపట్టారు.ఆక్రమణను తొలగిం చేందుకు గడువు ఇవ్వాలని ఆక్రమదారుడు కోరినట్టు తెలుస్తోంది. అయితే, ఆక్రమదారుడి తరుపున మండల స్థాయి నేత ఒకరు మద్దతు తెలపడం రామ భక్తులను మరింత ఆవేదనకు గురి చేసింది. ఈ నేపథ్యంలో రామ భక్తులు, గ్రామస్థులు కలిసి ఆక్రమణను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టారు.స్థానికుల ఆందోళన నేపథ్యంలో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ది

* కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి అంటే భయం,అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ.
* పదేళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల పంపిణీ.
* జమ్మికుంట పట్టణ,వీణవంక,జమ్మికుంట మండలాల పరిధిలోని లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.
* ఏకే 47 అయి జనాలను హింసిస్తావా?
* కాంగ్రెస్ లో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డిపై అనేక కేసులు..

తొలిఅడుగు హుజురాబాద్ / జమ్మికుంట : జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శుక్రవారం నాడు జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజూరాబాద్ నియో జవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు



ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డుల్లో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని



అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టామని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూ రితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం..**

సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తున్నారని,ప్రోటోకాల్,ప్రోటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు?.సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపె ట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు.లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికా రులకు సూచించారు.

# ఘనంగా విద్యార్థి నాయకుడు జన్మదిన వేడుకలు

తొలిఅడుగు హుజురాబాద్ / జమ్మికుంట : కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా జరిగాయి. అనంతరం హుజురాబాద్ నియోజ కవర్గం ఇంచార్జ్ ఆడెపు సాయికుమార్ మాట్లాడుతూ.. అమ్మ వెంకటేష్ యాదవ్ విద్యార్థి నాయకునిగా తనదైన శైలిలో అంచలంచలుగా ఎదిగి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందించడంలో ముందుండేవాడని పాఠశాల కళాశాలలో ఎంతోమంది విద్యార్థులు చదువుకోలేని పరిస్థితుల్లో ఉంటే ఆ విద్యార్థులకు తన వంతు సహాయంగా పాఠశాలల్లో కళాశాలలో చేర్పించి, వారికి అన్ని విషయాల్లో కూడా సహాయం చేసే వాడని, విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో సమస్యలను తన భుజంపై వేసుకొని తీర్చడం జరిగిందని, ఇలా ఎన్నో సమస్యలపై పోరాటం చేస్తూ విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, జమ్మికుంట పట్టణ స్థాయి నుండి జిల్లా వరకు జిల్లా నుండి రాష్ట్ర స్థాయి వరకు ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అందరితో ఒదిగి ఉండేవాడని అలాంటి వ్యక్తి రానున్న రోజుల్లో ఒక మంచి స్థాయిలో ఉండాలని ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని మరొకసారి అమ్మ వెంకటేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షుడు పాత రాజేష్, కొత్తగట్టు శివకుమార్, హర్షత్, ఆదిత్య, సోలమన్, అమీర్, సత్య, కాజా, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




# రాచపల్లి పాఠశాలలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు

తొలిఅడుగు ఇల్లందకుంట,జూలై18: ఇల్లందకుంట మండలం రాచపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు పల్లె రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆషాఢమాస గోరింటాకు పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పల్లె రామిరెడ్డి మాట్లాడుతూ... ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఆరోగ్యపరమైన లాభాలు ఉంటాయని తెలిపారు. గోరింటాకులో ఉండే ఔషధ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుందన్నారు. గోరింటాకు అందంతో పాటు ఆరోగ్యం ఇస్తుందని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, సునీత, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# జమ్మికుంట పట్టణం బీజేపీ పార్టీలో వర్గ పోరు లేదు

- పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చెయ్యండి
- సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం

తొలిఅడుగు హుజురాబాద్ / జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలో బిజెపి పార్టీలో వర్గ పోరు అనే విషయం నిన్న ఎంపి ఈటెల రాజేందర్ వర్గం సీక్రెట్ మీటింగ్ పెట్టుకుని వర్గ పోరు నడుస్తుందని తెలియజేశారు . అసలు బిజెపి పార్టీలో వర్గ పోరూ అనేది ఉండదు . పార్టీని బదనాం చేయడానికి తప్ప మరొకటి ఏమీ లేదు అని పార్టీనీ నమ్ముకుని ఉన్న వ్యక్తులకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న వ్యక్తులకు పార్టీ ఏదో ఒక రోజు గుర్తింపు నిస్తుంది అని ఆనాడు నరేంద్ర మోడీ ఒక బీజేపీ పార్టీ కార్యకర్తనే అలాగే ఆయన కార్యకర్తగా ఉంటూ చాయ్ అమ్ముకునే వ్యక్తి . కానీ ఈ రోజు ఆయన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాడు కాబట్టే ఈరోజు ప్రధానిగా అవకాశం ఇచ్చి బీజేపీ పార్టీనీ ముందుకు సాగిస్తుంది అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒకనాడు బిజెపి కార్యకర్తగా పనిచేసే ఆ తర్వాత పార్టీని కార్యకర్తగా ఉంటూ ముందుకు సాగిస్తూ కెడీసీసీ మెంబర్ గా ఉండి ఆ తర్వాత కార్పొరేటర్ గా గెలిచి ఈనాడు ఒక కేంద్ర మంత్రిగా ఉన్నారు అంటే దీని అంతటికి కారణం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటం మాత్రమేనని కొత్త పాత అని తేడా ఏమీ లేదు పార్టీ జెండా కింద పార్టీ సిద్ధాంతాల కింద బిజెపి పార్టీకి అందరూ సమానులే ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్త గుర్తుపెట్టుకుని పార్టీ సిద్ధాంతాల కింద కట్టుబడి పని చెయ్యండి పదవులు అవే వస్తాయి అని గట్టు సాయి రామ్ పత్రిక ప్రకటనలో తెలిపారు .



## భారీ వర్షం నేపథ్యంలో నగరవాసులకు

# హైడ్రా హెచ్చరిక

మొదట పేజి తరువాయి

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపు (శనివారం) వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



## మీడియాకే భద్రత కరువైతే సామాన్యుల పరిస్థితి..?

తొలి అడుగు షాద్ నగర్ :షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా కేపీ వాహన ధ్వంసం ఘటనపై స్థానిక కాంగ్రెస్ పార్టీ మైనార్టీ లీడర్ జమ్రుద్ ఖాన్, సీఎస్కే అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకురాలు రమాదేవి తదితరులు స్పందించారు. జర్నలిస్ట్ కేపీని కలుసుకొని వారు సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియాకు భద్రత లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మీడియాకు తమండగ నిలబడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్కే అసోసియేషన్ సభ్యులు శివరం సుధాకర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి రంజిత్ మహమ్మద్ రాజా తదితరులు ఉన్నారు..



## గండ్రపల్లి పాక్స్ ఛైర్మెన్ ను పరామర్శించిన ప్రణవ్..

తొలిఅడుగు హుజురాబాద్ జమ్మికుంట : జమ్మికుంట మండల పరిధిలోని గండ్రపల్లి పాక్స్ ఛైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు ప్రమాదవశాత్తూ గాయ పడగా చికిత్స పొందుతున్న ఆయన్ను శుక్రవారం హన్మకొం డలోని రోహిణి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం ఆయనకు అందుతున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అయన వెంట జమ్మికుంట మండల అధ్యక్షుడు పరుశురాం రావు, హుజూరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, పాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.



# బిజెపి వర్గ విభేదాలు!...

**బండి పర్యటన రోజే భగ్గుమన్న బిజెపి వర్గ విభేదాలు!... ఒక వర్గంగా చిత్రీకరించి సమాచారం ఇవ్వడం లేదని బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పదవికి, పార్టీకి రాజీనామా.**

తొలిఅడుగు హుజురాబాద్ / జమ్మికుంట : హుజురాబాద్ పర్యటన రోజే బిజెపిలో వర్గపోరు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఏకంగా బిజెపి నియోజ కవర్గ కన్వీనర్ తన పదవికి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం హుజురాబాద్ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. దానికి సంబంధించిన వివరాలు బాధితుడు పంపిన లేక సారాంశం ఈ విధంగా ఉంది. మాడ గౌతంరెడ్డి అనే నేను 2022 నుండి భారతీయ జనతా పార్టీలో క్రియాశీల కార్యకర్తగా, హుజురాబాద్, అసెంబ్లీ కన్వీనర్ గా భాధ్యతలు నిర్వహిస్తూ, పార్టీ అప్పగించిన కార్యక్ర మాలను అందరి నాయకులు, కార్యకర్తల సహాయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కానీ ప్రస్తుత పరిస్థితులలో, భారతీయ జనతా పార్టీలో, నెలకొన్న అంతర్గత పోరు, ఆధిపత్య పోరు, ఈటెల రాజేందర్ వర్గాన్ని ఒక ప్రణాళికా ప్రకారంగా అవమానాలకు గురిచేస్తు, అణచి వేస్తున్న తీరుతో, కలత చెంది ఈ పార్టీలో కోనసాగలేనని భావించి, నాకు ఇచ్చిన అసెంబ్లీ కన్వీనర్ పదవికి, భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానీకి రాజీనామా చేస్తున్నాను. ఇట్లు మాడ గౌతంరెడ్డి. హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ 8639612426 అనీ ఈ విధంగా లెటర్ రాసి రాజీనామా చేయడం ఆ పార్టీ వర్గాలలో కలకాలం సృష్టించింది. అయితే కేంద్ర మంత్రి బండి సంజయ్ హుజురాబాద్ కు వచ్చి ప్రెస్ మీట్ పెట్టి మరి బండి మరి ఎవరి పేర్లు చెప్పి వర్గం అంటే సహించేది లేదని పేర్లు చెబితే వర్గం చెబితే రానున్న స్థానిక ఎన్నికల్లో టికెట్లు రావని పార్టీ కోసం పనిచేసే వారికి మోడీ నాయకత్వాన్ని పనిచేసే వారికి మాత్రమే గుర్తింపు ఉంటుందని హెచ్చరించడంతో పార్టీలోనీ కీలక వ్యక్తి వర్గపోరు ఉన్నట్లు పేర్కొంటూ పదవికి రాజీనామా చేయడం ఈటెల – బండి ఇద్దరి మధ్యన విభేదాలు ఉన్నట్లు తేటతెల్లమైంది. ఏది ఏమైనప్పటికీ బండి సంజయ్ హుజురాబాద్ పర్యటన సందర్భంగానే అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం ఆ పార్టీలో కలకలం సృష్టించింది అనడంలో ఆశ్చర్యం లేదు.



# వాన పాట్లు..

* దంచి కొట్టిన వాన షాద్ నగర్ లో పలు కాలనీలు అతలాకుతలం..
* నీట మునిగిన కాలనీలు, షాపులు..
* టాక్స్ వసుల్లో ఉన్న శ్రద్ధ అభివృద్ధి పైన లేదని ప్రజలు ఆగ్రహం..
* వర్షం కురిసినప్పుడే తూతూ మంత్రంగా చర్యలు శాశ్వత పరిష్కారం మాత్రం శూన్యం..




తొలి అడుగు షాద్ నగర్ :షాద్ నగర్ పట్టణంలో గురువారం అర్ధరాత్రి నగరంలో భారీ వర్షం కురిసింది. వర్షం క్రమంగా భారీగా మారింది. దీంతో నగరం దాదాపు జలమయం అయింది..పట్టణం లోని కొన్ని కాలనిలు నీట మునిగాయి..ఇళ్లలోకి మరియు మెయిన్ రోడ్డులో గల పలు షాప్ లు కూడా నీరు చేరడంతో తెల్లవారుజామున నుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అలాగే పలు దుకాణాలు కూడా నీట మునిగాయి.. షాపుల్లో అనేక వస్తులు నీటిలో తడిసిన కారణంగా భారీ నష్టమే జరిగింది.. వర్షం నీటితో దేవి ట్రావెల్స్, సాయి తేజ ఆటో మొబైల్,తోపాటు బేకరీ, పలు బైక్ మెకానిక్ దుకాణాలు, నీట మునిగాయి.అదే విధంగా పట్టణంలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన నరేష్ ఇంటి ప్రహరీ గోడ వర్షం దాటికి పూర్తిగా కూలిపోయి ఇంట్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో ఇంట్లోని వస్తువులు బీరువా, ఫ్రిడ్జ్,వివిధ పేపర్స్, పిల్లల పుస్తకాలు తడిసి ముద్దాయ్యాయి. టాక్స్ వసూల్ పైన



శ్రద్ధ అభివృద్ధి పైన లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిసి వీధుల్లో జలమాయం అయిన తర్వాత తూతూ మంత్రంగా చర్యలు తీసుకుం టున్నారు తప్ప శాశ్వతంగా చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. వర్షపు నీరు నిలవకుండా ముందస్తు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వర్షపు నీరు నిలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..



## శాంతిభద్రతలకు వివాదం కలిగిస్తే ఉక్కు పాదం మోపండి

తొలి అడుగు షాద్ నగర్ : షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ చిలకమర్రి రవీందర్ రెడ్డి పై నిన్న జరిగిన హత్యాయత్నం సంఘటనపై మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. శుక్రవారం హైదరాబాద్ హస్తినపురంలోని గాయత్రి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవీందర్ రెడ్డిని పరామర్శించారు. రవీందర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను ఆరా తీశారు. సమాజంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాంతి పద్ధతులకు ఎలాంటి వివాహము లేకుండా పోలీసులు ఉక్కు పాదం మోపాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతానికి ప్రాణహాని తప్పిందని మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చిన్నచిన్న తగాదాలకు మనస్పర్ధలు ఏర్పడి తారాస్థాయిలో విభాగాలు సృష్టించుకుని ఒక వ్యక్తి ప్రాణాలు తీసేటంత తప్పు చేయకూడదని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి హితవు పలికారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని ఇలాంటివి పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతాప్ రెడ్డి కోరారు. రవీందర్ రెడ్డికి అతని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఇందులో ఇలాంటి సందేహం అవసరం లేదని మెరుగైన వైద్యం కూడా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మధురాపురం మాజీ సర్పంచ్ శివారెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు...



## విద్యుత్ అధికారులు విధులలో నిర్లక్ష్యం చేయవద్దు

### క్యాత్రమోని నర్సింలు పార్థీవ దేహానికి నివాళి

తొలి అడుగు షాద్ నగర్ :నిన్నటి రోజున కరెంట్ షాక్ తో ప్రాణాలు కోల్పోయిన జిల్లేడు చౌదరిగుడ మండలం గాలిగూడ గ్రామానికి చెందిన క్యాత్రమోని నర్సింలు మృతి బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింలు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యుత్ అధికారులు విధులలో నిర్లక్ష్యం చేయవద్దని, రైతుల ప్రాణాలతో చెలగాటమాడవద్దని సూచించారు. నర్సింలు కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు..



## ఏసిపి మహేష్ మృతి బాధాకరం

తొలిఅడుగు హుజురాబాద్: ఏసిపి మహేష్ మృతి బాధాకరం రైతు ప్రజాసంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు . హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త ఏసీపీ మహేష్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రైతు, ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ శాఖకు మహేష్ చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో వున్న మాధవికి, ఆమె పిల్లలకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుని కోరుతున్నానని రామారావు తెలిపారు.



## కొల్లాపూర్ పర్యటనలో పాల్గొన్న ముఖ్యమంత్రి

తొలి అడుగు షాద్ నగర్ : నాగర్ కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గంలోనీ పెంటవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి అండగా ఉంటామని, ఆ దిశగా కొల్లాపూర్‌కు అవసరమైన సహాయ కార్యక్రమాలు చేపడతామని సీఎం హామీ ఇచ్చారు.కొల్లాపూర్ అభివృద్ధిపై మంత్రి దామోదర రాజనర్సింహాతో సమీక్షించాక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన శాసన సభ్యులు,కార్పొరేషన్ చైర్మన్ లు, ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొన్నారు.




## మీడియా అసాంఘిక శక్తుల ఆటలు కట్టించాలి

తొలి అడుగు షాద్ నగర్ :షాద్ నగర్ లో కొందరు అసాంఘిక శక్తులు ఆడుతున్న ఆటలను మీడియా కట్టించాలని అదరకుండా బెదరకుండా నిర్భయంగా వార్తలు రాయాలని భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిగా అండగా ఉంటుందని ఎవరి భయం అవసరం లేదని షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా, శ్యాంసుందర్ రెడ్డి, మోహన్ సింగ్ తదితరులు సూచించారు. ఈ సందర్భంగా దాడి ఘటన గురించి తెలుసుకున్నా అనంతరం వారు మాట్లాడారు. సమాజానికి అక్షరాల ద్వారా సేవ చేస్తున్న సందర్భంగా ఇలాంటి ఆటుపోట్లు సహజమేనని ధైర్యంగా ముందుకు వెళ్లాలని ఎంతో నిర్భయంగా నిజాయితీగా పనిచేస్తున్న మీడియాను బిజెపి ఎల్లవేళలా గౌరవిస్తుందని వారు పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతలు రోజు రోజుకు సన్నగిల్లుతున్నాయని ప్రభుత్వాలు అధికారులు వీటి పట్ల దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా ఘటనపై వాస్తవాలు తేల్చాలని లేకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దాడి చేసిన దుండగులను పోలీసులు పట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు..



## మా తడాఖా చూపించామంటూరా..?

తొలి అడుగు షాద్ నగర్ :వాస్తవాలు రాసే విలేకరులపై దాడులు దౌర్జన్యాలు సరిగావని సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా కేపీ వాహనాన్ని రసం చేసిన ఘటనలో పోలీసులు సద్వాల చర్యలు తీసుకోకపోతే తమ తడాఖా ఏమిటో త్వరలోనే చూపిస్తామని ఆ తర్వాత మా బాధ్యత ఉండదని ఫరూక్ నగర్ మాజీ ఎంపీపీ ఇద్రిస్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన జర్నలిస్ట్ కేపీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కేపీని శాలువ పూలమాలలతో సత్కరించి సమాజ మంచి గురించి మరిన్ని కఠినమైన వార్తలు రాయాలని అందరి ముసుగు తీయించాలని అసాంఘిక శక్తుల ఆటలు కట్టించాలని దానికి తమ వంతు అండ ఉంటుందని పేర్కొన్నారు. సంఘటన జరిగి ఐదు రోజులు గడిచినప్పటికీ ఇంకా నిందితులు దొరకకపోవడం విచారకరమని కేపీకి మద్దతుగా త్వరలోనే భారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు ఆయన ప్రకటించారు. ఎవరో బెదిరిస్తే దాడులు చేస్తామంటే తమ చేతులు కట్టుకుని కూర్చోలేమని త్వరలోనే అన్ని వర్గాలతో కలిసి సమాలోచనలు జరిపి పెద్ద ఎత్తున కార్యక్రమం తీసుకుపోతున్నామని హెచ్చరించారు..



## జిల్లా పరిషత్ హై స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

తొలిఅడుగు : చిన్న కోదూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించారు విద్యార్థులు బాగా చదివి త్రిబుల్ ఐటీ సీటు సంపాదించాలని అన్నారు సెల్ ఫోన్ మరియు గంజాయికి డ్రగ్స్ దూరంగా ఉండాలని అని అన్నారు ఉపాధ్యాయులు అందరూ హరీష్ రావుకు పూల మొక్కను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాజీసర్పంచ్ కామన్ ఉమేష్ చంద్ర బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ మరియు అందరూ మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు మరియు బిఆర్ఎస్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు





## కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టకు హాజరైన మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

మండల కేంద్రంలో ఉన్న కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టకు హాజరై శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే హరీష్ రావు తల్లి అందర్నీ మంచిగా చూడాలి మరియు వర్షాలు బాగా పడాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మైసమ్మకు మొక్కినారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జంగిడి శ్రీనివాస్ డ్రైవర్ ఇన్ అసోసియేషన్ అధ్యక్షుడు కుండే తిరుపతి సాయి చందు పరశురాములు కనకయ్య సురేందర్ రెడ్డి మరియు సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు



# జనగామ మండల కార్యకర్తల సమావేశం

తొలిఅడుగు జనగామ జనగామ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం జనగామ మండలం గోపిరాజపల్లి గ్రామం క్లస్టర్ ఇన్చార్జిలుజనగామ మండల ఇంచార్జి ఇర్రిర మణారెడ్డి మాజీ కౌన్సిలర్ గజ్జెల నర్సిరెడ్డి , జనగామ పట్టణ నాయకులు తిప్పారపు విజయ్ కలిసి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం క్లస్టర్ ఇన్చార్జిలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా సిద్ధంగా ఉండాలని మాట్లాడుతూ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు అనంతరం మండల గ్రామ కార్యకర్తలు నాయకులు ఈ సమావేశంలో పాల్గొని వారి అభిప్రాయాలను అక్కడున్న సమస్యలను తెలియజేశారు



## ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్లారనెట్ సంస్థ సహకారముతో

# ప్రభుత్వ పాఠశాల దత్తత

తొలిఅడుగు జనగామ: జిల్లా ఓబుళకేశవపూర్ గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్లారనెట్ సంస్థ సహకారముతో విద్యా, ఆరోగ్య అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల దత్తత తీసుకోవడంతోపాటు, ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అప్గ్రేడ్ మై క్లాస్ రూమ్ సంస్థ సహకారముతో కళ్ళజోడులు పంపిణి మరియు వాసన్ కంటి హాస్పిటల్ వారిచే కళ్ల పరీక్ష శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చర్యల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపర్చడం కొరకు సంస్థ స్థాపకులు పెద్ది ప్రమోద సహా వ్యవస్థాపకులు కలవేణి శ్రీనివాస్ లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందిఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఓ శ్రీనివాస్ సర్ ఎర్త్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను విశేషంగా ప్రశంసించారు. పల్లెల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, పిల్లల సమగ్ర అభివృద్ధికి ఈ సేవలు ఎంతో తోడ్పడతాయని, ఎర్త్ ఫౌండేషన్ ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలల పరిస్థితులను మెరుగుపరచడంతోపాటు, విద్యార్థుల ఆరోగ్యానికి అవసరమైన చైతన్యం కల్పించడంలో చక్కటి కృషి చేస్తుందని తెలిపారుఅదే విధంగా, మండల విద్యాధికారి (ఎం ఈ ఓ) శ్రీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లల విద్య, కళలు మరియు ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా వారి సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి , ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం సురేందర్ రెడ్డి , ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల మాజీ డైరెక్టర్ మంగళంపెల్లి రాజు, కోఆర్డినేటర్లు రాజు, ఆంజనేయులు, మోటివేషన్ స్పీకర్ నరేష్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆషాడ మాసం సందర్భంగా.


## కిట్టి పార్టీలో మైదాకు పెట్టుకున్న మహిళలు

తొలిఅడుగు జనగామ, ఆషాడ మాసం సందర్భంగా. కిట్టి పార్టీలో మైదాకు పెట్టుకున్న మహిళలుఆషాడ మాసం సందర్భంగా. కిట్టి పార్టీలో మైదాకు పెట్టుకున్న మహిళలు.ఈ సందర్భంగా వలబోజు హైమా మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మైదాకు పెట్టుకోవడం అనేది ఒక హిందూ సాంప్రదాయం, దీనిని మహిళలు తమ చేతులకు అందంగా అలంకరించుకుంటారు. గోరింటాకులో ఔషధ గుణాలున్నాయి, అంతేకాకుండా ఇది చర్మ సంరక్షణకు, ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణకు ఉపయోగపడుతుంది. శరీరాన్ని చల్లబరుస్తుంది అని తెలిపారు. మైదాకు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు హైమా, జ్యోతి, అనిత, శ్వేత, రాధిక, సరితా, బాలమని, రాణి, లావణ్య, వందన.



# జూలై 23 తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్

తొలిఅడుగు జనగామ: రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఈ నెల 23 తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, ఈ బందులో అత్యధికంగా విద్యార్థి లోకం పాల్గొనాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ లు కోరారు. ఈ అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, జిల్లా కన్వీనర్ లు దాసగాని సుమ,మహమ్మద్ యూనస్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాలం గడుస్తున్న ఇంతవరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయలేదని దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని యజమాన్యాలు విద్యార్థులను తీవ్రస్థాయిలో గురి చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను (బిల్లులను) విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో పాఠశాల నడిపించడం వలన విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.దూర ప్రాంతంల నుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ పాసులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్,జిల్లా నాయకులు ఆర్య,జగన్,మురళి కృష్ణ,సాయి,ఎ ఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అజయ్,విజయ్,విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.విప్లవాభివందనాలతో....భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమఎ ఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ యునస్




## నర్మేట మండలంలో క్లస్టర్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం

జనగామ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం నర్మేట మండలం ఇప్పలగడ్డ . ఆగపేట. మాన్సింగ్ తండాగ్రామలలో క్లస్టర్ ఇన్చార్జిలు బాల్దే సిద్ది లింగం. గంగం సతీష్ రెడ్డి. ఉడుగుల నరసింహులు. ధర్మపురి శీను. మహమ్మద్ యాకుబ్ పాషా మండల అధ్యక్షులు చింతకింది సురేష్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి కలిసి ఆయా గ్రామాలలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా సిద్ధంగా ఉండాలని నర్మేట గడ్డపై బిఆర్ఎస్ జండా ఎగరవేయాలని మాట్లాడుతూ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండల మరియు గ్రామ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషను అభినందించిన సిపిఎం జిల్లా కమిటీ.

జనగామ ఎన్నో త్యాగాలు ఉద్యమాలు పోరాటాలతో ఏర్పడిన జనగామ జిల్లా అంటేనే చరిత కలిగిన జిల్లా కవులు కళాకారులు సాహితీవేత్తలకు విద్యావేత్తలకు నీలయమైనది జనగామ జిల్లా అని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారుజనగామ జిల్లా దేశంలోని అభ్యాసన సామర్థ్యం నివేదికలలో 50 స్థానాన్ని సంపాదించిన సందర్భంగా జనగామ విద్యా కుసుమాల కీర్తి పతాక దేశస్థాయిలో రావడానికి జిల్లాలో విద్యాశాఖ అధికారులను మరియు సంబంధిత అధికారులను పర్యవేక్షిస్తూ పాఠశాలలు కళాశాలలు ప్రత్యేకంగా సందర్శించి విద్యార్థులకు మోటివేట్ చేసిన దాని ఫలితమే ఈ ప్రశంస అని దీనికోసం కృషిచేసిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషను సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని వారి చాంబర్లో కలిసి అభినందన తెలిపి శాలువా పుష్పగుచ్ఛవిచ్చి సత్కరించడం జరిగింది. వీరితోపాటు విద్యాశాఖ అధికారులను ఉపాధ్యాయులను కూడా ఈసందర్భంగా అభినందిస్తున్నామని వారు అన్నారుఅనంతరం జనగామ పట్టణంలోని 301,302 హైదరాబాదు రోడ్డుకు గల సర్వే నెంబర్లలోని భూమి మూడు ఎకరాల 9 ప్రభుత్వ భూమిని అలాగే 394,396 సర్వే నెంబర్లలో ఉన్న చెరువు శిఖరం భూమి 24 గుంటలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమార్కులు తప్పుడు పద్ధతులలో ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకున్నారని అట్టి భూమిని సమగ్రంగా విచారణ చేసి ప్రభుత్వం స్వాధీన పరుచుకుని ప్రభుత్వ ప్రజల అవసరాలకు ఉపయోగించుకోవాలని అలాగే జనగామ పట్టణంలోని చెరువు శిఖం కుంటలకు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ ఫిక్స్ చేసి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూములు కాపాడాలని మెమోరాండం ఇచ్చారుఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి జోగు ప్రకాష్ సుంచు విజేందర్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం తదితరులు పాల్గొన్నారు

